జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 6 ఆగస్టు 2025
పేజీలు : 10





# జిల్లా సమగ్ర అభివృద్ధికై అలుపెరగని పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబ్ నగర్ జిల్లా 23వ మహాసభల ప్రారంభ సూచికగా నిర్వహించిన ప్రదర్శన బహిరంగ సభతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా గారు ..

# అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. టి.జి. ఎంఎస్ఐడిసీ ప్రాజెక్టు పరిధిలో రూ.26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల/జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ.40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ ( మెటర్నిటీ చైల్డ్ హెల్త్) సెంటర్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



# స్వచ్ఛ నిధులతో మార్పు వచ్చేనా?

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్వచ్ఛభారత్ నిధులతోనైనా బల్దియాల్లో మార్పు వచ్చేనా అని పట్టణ వాసులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో మురుగుకు వర్షపునీరు తోడు కావడంతో పురపాలికల్లో ప్రధాన, అంతర్గత రహదారులు, కాలనీల్లో నీరు నిల్వ ఉంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో స్వచ్ఛభారత్ మిషన్ కింద నిధులు మంజూరు చేస్తూ విడుదల చేసిన జీవో ఇటీవల జిల్లాలోని నాలుగు బల్దియాలకు చేరింది. వర్షాకాలం కారణంగా ఇన్నాళ్లు మురుగు, వర్షపునీటితో ఇబ్బంది పడ్డ ప్రజలు కనీసం ఇప్పటికైనా ఇబ్బందులు తొలగుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏటా కాలువల్లో పూడిక తీయడం, నిల్వనీటిని పక్కకు మళ్లించడం వంటి తాత్కాలిక చర్యలు మాత్రమే చేపడుతున్నారు. దీంతో సమస్య పునరావృతమవుతోంది. రూ.52.16 లక్షలు మంజూరు: 2025-26 ఆర్థిక సంవత్సరానికి స్వచ్ఛభారత్ మిషన్ 2.0 కింద నిధులను అందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగు పట్టణాలకు కలిపి రూ.52.16 లక్షలు మంజూరయ్యాయి. నిధులతో ప్రధానంగా లోతట్టు కాలనీలు, ఎక్కువగా నీటినిల్వ ప్రాంతాల్లో చర్యలు చేపట్టేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. నిధులను బట్టి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చర్యలు చేపడతారు. పారిశుద్ధ్యం, మూత్రశాలలు, డంపింగ్ యార్డుల నిర్వహణకు వీటిని వినియోగించాల్సి ఉంటుంది. గద్వాలలోని బీసీ కాలనీ, ధరూరు రహదారి కాలనీ, శేరెల్లివీధి, కుంటవీధి, సుంకులమ్మ మెట్ట తదితర ప్రాంతాల్లో మురుగు కాలువలు సక్రమంగా లేవు.



## బయట పడుతున్న నమ్రత మోసాల చిట్టా

హైదరాబాద్ : సరోగసి పేరుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ చేసిన మోసాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తా?జాగా మరో ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి గట్టిగానే వసూలు చేశారని తేలింది. తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలతో పాటు ఎన్ ఆర్ ఐలను సైతం నిండా ముంచేశారని తాజాగా బయటపడింది. ఇదిలా ఉంటే నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు భారీగా నగదు బదిలీలు జరిగినట్లుగా గుర్తిచారు.సికింద్రాబాద్ లో సృష్టిఫెర్టిలిటీ సెంటర్ మోసాలను రాజస్తాన్ దంపతులు బయటపెట్టిన నాటి నుండి వేగంగా పరిణామాలు మారుతున్నాయి. ఇప్పటికే నమ్రతను ఐదురోజుల కస్టడీకి తీసుకున్న గోపాలపురం పోలీసులు, నేటితో కస్టడి గడువు ముగియనుండంతో కస్టడీ పొడిగించాలంటూ కోర్టును ఆశ్రయించే అవకాశాలున్నాయి. మొదటి రోజు పోలీసులు కస్టడీ ముగిసిన తరువాత బయటకు వస్తూ ,తానే తప్పు చేయలేదని, రాజస్తాన్ దంపతులు బిడ్డను దత్తత అడిగితే ,ఏర్పాటు చేశామంటూ చెప్పింది కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత. కానీ ఆ తరువాత వేగంగా జరుగుతున్న పరిణామాలు నిందితురాలు నమ్రత కావాలనే కేసును తప్పుదోవ పట్టించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఐదురోజుల పాటు పోలీసు కస్టడిలో డాక్టర్ నమ్రత , పోలీసులకు ఏ మాత్రం సహకరించలేదని తెలుస్తోంది. చెప్పిందే చెప్పడం,తాను తప్పు చేయలేదని నమ్మించే? ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో డాక్టర్ విజ్జులతను విదేశాలకు పారిపోతుండగా అమాతం పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే విజ్జులతకు లుక్ అవుట్ నోటీసులిచ్చిన పోలీసులు ,పాస్ పోర్టు ఎంట్రీ ఆధారంగా గుర్తించి, విదేశాలకు పారిపోకుండా ఆపగలిగారు. డాక్టర్ నమ్రతతో కలిసి సరోగసి, ఐవిఎఫ్ లను విజ్జులత నిర్వహించేవారని తేలింది. సరోగసి కోసం వచ్చే దంపతుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తున్న నమ్రత తనపై ఎవరికీ అనుమానం రాకుండా , సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అనుమతులు విజ్జులత పేరుతో తీసుకున్నట్లుగా విచారణలో తేలింది. తాజాగా నమ్రతతోపాటు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ ఖాతాలను పరిశీలించిన అధికారులు, 2019 నుండి 2025 మధ్య భారీగా వీరి ఖాతాలో నగదు క్రెడిట్ అయినట్లుగా గుర్తించారు. దాంతో వీరి బ్యాంక్ ఖాతాలను కూడా ఫ్రీజ్ చేసే అవకాశాలున్నాయి. ఇన్నాళ్లు రాజస్తాన్ దంపతులు మాత్రమే బయటకు రాగా, తాజాగా మరో ఐదుగురు బాధితులు తామూ సరోగసి పేరుతో నమ్రతా చేతిలో మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయించారు. సరోగసి పేరుతో నల్గొండకు చెందిన దంపతుల వద్ద నుండి 11 లక్షలు వసూలు చేయగా, ఓ ఎన్ ఆర్ ఐ వద్ద నుండి 19లక్షలు తీసుకున్నారు.హైదరాబాద్ లో ఓ జంట వద్ద నుంచి 16.5లక్షలు వసూలు చేశారు. మరో జంట వద్ద 12.5 లక్షలు వసూలు చేశారు. పిల్లలు లేని దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కు వస్తే చాలు , సరోగసి వద్దు, ఐవిఎఫ్ ముద్దంటూ మాయమాటలు చెప్పి, నమ్మించి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఓవైపు డాక్టర్ నమ్రతను విచారిస్తూనే, కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు నిందితులను కూడా వేరువేరుగా విచారిస్తున్నారు. ఇప్పటికే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ లలో వరుస తనిఖీలు నిర్వహించిన పోలీసులు ,పలు కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం.

## స్వచ్ఛ నిధులతో మార్పు వచ్చేనా?

-మొదటిపేజీ తరువాయి



అయిజ పట్టణంలో బూరందొడ్డి కాలనీ, ఎస్సీ కాలనీ, గాజులపేట, భరత్‌నగర్, పద్మావతి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, దేవనగర్, దుర్గానగర్ తదితర ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్య ఎక్కువగా ఉంది. వడ్డేపల్లి పురపాలికలోని శాంతినగర్ పట్టణంలో జమ్ములమడుగు, కన్యకాపరమేశ్వరి ఆలయం కాలనీ, రామాపురం రహదారి కాలనీ, వడ్డేపల్లి రహదారి కాలనీల్లో మురుగు, వర్షపునీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు తప్పడంలేదు. అలంపూర్ పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం కాలనీ, నందుల మఠం వీధి, బీసీ కాలనీల్లో మురుగు పారుదల అస్తవ్యస్తంగా ఉంది.

## జూనియర్లకు మంత్రిపదవిచ్చారు నాకివ్వలేదు

ఎమ్మెల్యే కోమటిరెడ్డి

నల్లగొండ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. నేను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదు. నాకు పదవులు కాదు, ప్రజలు ముఖ్యమని అన్నారు. ఎల్బీ నగర్ నుంచి పోటీచేస్తే మంత్రి పదవి వచ్చేది.. అయినా మునుగోడు ప్రజలే ముఖ్యమని ఇక్కడ పోటీచేశానని అన్నారు. వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి. అప్పుడు..మంత్రి పదవి ఇస్తా అంటేనే కాంగ్రెస్ లోకి బ్యాక్ అయ్యా. జూనియర్ లకు మంత్రి పదవి ఇచ్చి.. నన్ను దూరం పెట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అనేది వాళ్ళ విజ్ఞత. మునుగోడు అభివృద్ధి మాత్రం నా బాధ్యత. పదవుల కోసం దిగజారి కాళ్లు పట్టుకునే నైజం నాది కాదు. వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి, నాకెందుకు పదవులు. మంత్రి పదవి కావాలా..? మునుగోడు ప్రజలు కావాలా..? అంటే మునుగోడు ప్రజలే కావాలని చెబుతానని అన్నారు. ప్రజల కోసం మరోసారి పదవి త్యాగానికైనా రెడీ.. బీఆర్ఎస్ హయంలో రాజీనామా చేసి ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరికి తెచ్చా. ప్రజల కోసం మళ్ళీ రాజీనామాకైనా రెడీ అని అన్నారు. ..

## 1611 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు నిధుల విడుదల చేయాలి

సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..

నిధులు విడుదల చేస్తామని హామీ

జగిత్యాల : జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంను చేపట్టిందని ఆయన తెలిపారు. అయితే వివిధ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరుకు గతంలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను నివేదిక కోరారని వివరించారు. ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం నాడు ఇక్కడ విలేకరులకు తెలిపారు.

## ఎల్ బీ నగర్ దగ్గర డబుల్ డెక్కర్ రోడ్డు

హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోంది. ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ 5.5 కిలోమీటర్ల మేర 8వరుసలతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు రూ.650 కోట్లు వరకు ఖర్చవుతుందని అంచనా...! ఈ రోడ్డు నిర్మాణం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నాగ్‌పూర్‌లో నిర్మించిన డబుల్ డెక్కర్ కారిడార్ నమూనాలోనే ఇక్కడ కూడా నిర్మించాలని భావిస్తున్నారు. ఎల్‌బీనగర్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించారు. విజయవాడ- హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఏ స్థాయిలో రద్దీ ఉంటుందో అందరికీ అనుభవమే. ఎల్బీనగర్ దగ్గర అవుటర్ వరకూ రోడ్డు విపరీతంగా రద్దీ ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఆ రోడ్డును వెడల్పు చేసినప్పటికీ రద్దీ ఏమాత్రం తగ్గడం లేదు. జాతీయ రహదారిపై నుంచి వచ్చే వాహనాలకు లోకల్ ట్రాఫిక్ కలవడంతో చాలా ఎక్కువ రద్దీగా ఉంటోంది. అందుకే వాహనాలు నేరుగా ఎల్బీనగర్‌కు చేరుకునేలా..ఇటు నుంచి కకూడ అంతరాయం లేకుండా వెళ్లేలా పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని అనుకుంటున్నారు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న మెట్రో లైన్‌ను హయత్‌నగర్ వరకూ విస్తరించాలని ఇంతకు ముందే నిర్ణయించారు.

## ముచ్చర్ల దినకర్ ను సన్మానించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ : ఆగస్టు 05 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక సలహా మండలి సభ్యుడిగా నియమించబడిన నాగర్ కర్నూల్ జిల్లా సీనియర్ పాత్రికేయుడు, సాహిత్య సంస్థల అధ్యక్షుడు ముచ్చర్ల దినకర్‌ను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ముచ్చర్ల దినకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకం ఉంచి సాంస్కృతిక సలహా మండలిలో సభ్యుడిగా నియమించినందుకు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేరాజేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాల క్రీడాకారుడు ఎంపిక



కల్వకుర్తి,ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): జూలై 20వ తేదిన జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల కల్వకుర్తి క్రీడా మైదానంలో నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరిగినది ఈ జిల్లాస్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాల పదవ తరగతికి చెందిన అభిలాష్ అండర్ -16 జావలిన్ త్రోలో మొదటి స్థానం సాధించారు ఈనెల ఏడో తేదీన జనగామ జిల్లాలోని ధర్మకంచ పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా తరపున పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ ఫిజికల్ డైరెక్టర్ యాదయ్య గౌడ్ తెలిపారు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారుని ఉదయం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందనలు తెలియజేశారు

## బి.ఆర్.ఎస్ పార్టీని విలీనం చేసిన కేటిఆర్ వెంటే ఉంటా

-మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



నాగర్ కర్నూల్ : (టౌన్) ఆగష్టు 05 ప్రజా జ్యోతి బిఆర్ఎస్ పార్టీని వేరే పార్టీలో విలీనం చేసినా తాను కేటిఆర్ వెంటే బిఆర్ఎస్ లోనే ఉంటానని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ మారడంపై మర్రి జనార్దన్ రెడ్డి స్పందించారు, గువ్వల బాలరాజును బిఆర్ఎస్ పార్టీ వీడవద్దని తాను నచ్చచెప్పానని,తనకు పార్టీలో అన్యాయం జరిగిందని బాలరాజు చెప్పి పోయారని పార్టీలో చాలామంది వస్తు పోతూ ఉంటారని తాను మాత్రం బిఆర్ఎస్ పార్టీ ని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఒకవేళ బిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ వేరే పార్టీలో విలీనం చేసినా తాను మాత్రం కేసీఆర్ వెంటే టిఆర్ఎస్ లో ఉంటనని అన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికై అలుపెరగని పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ

: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**మహబూబ్ నగర్ ఆగస్టు 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబ్ నగర్ జిల్లా 23వ మహాసభల ప్రారంభ సూచికగా నిర్వహించిన ప్రదర్శన బహిరంగ సభతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ గారు పాల్గొని ప్రసంగించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకృష? అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వారు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నటువంటి ఈ శుభ చారిత్రాత్మక తరుణంలో ఈ జిల్లా 23వ మహాసభలు జరగడం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయని వారు తెలియజేశారు మహబూబ్ నగర్ జిల్లాకు గుండె కాయల ఉన్న జడ్చర్ల పట్టణంలో భారీ ప్రదర్శన బహిరంగ సభ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని వారు తెలిపారు మహబూబ్ నగర్ జిల్లా ఇప్పుడు ఆనాడు ఉమ్మడి జిల్లా ఈ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం గత దశాబ్దాలుగా సిపిఐ అలుపెరగని పోరాటాలు చేసిందని చాడ వెంకటరెడ్డి వివరించారు. ఈ జిల్లాల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన ప్రజా సమస్యలపై పాలకుల నిర్లక్ష్యపు వైఖరిని ప్రజలకు వివరిస్తూ నిత్యం ప్రజల మధ్య ప్రజలకై ఉద్యమాలు నిర్మించిన రథసారథి భారత కమ్యూనిస్టు పార్టీ అని, దేశ స్వతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని దేశాన్ని పునర్నించే అనేక దశలో సిపిఐ ఒక ప్రధాన పాత్ర పోషించిందని వారు తెలియజేశారు ఈనాడు మనం చూస్తున్న సంక్షేమ పథకాలు అంతో ఎంతో పేద ప్రజలకు అందుతున్నాయి అంటే సిపిఐ పోరాట ఫలితమే అని వారు గుర్తు చేశారు తెలంగాణ ప్రాంతాన్ని స్వతంత్ర భారతదేశంలో విలీనం చేయాలని సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచి దున్నేవాడికే భూమిని చారిత్రాచకమైన నినాదాలు ఇచ్చిన పార్టీ సిపిఐ అన్నారు వేలాది గ్రామాలు విముక్తి చేసి 4500 మంది పార్టీ నాయకులను ఆత్మ బలినాల ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో విలీనం చేయించి తెలంగాణ ప్రజలందరినీ భారతీయులుగా మార్చిన ఘన చరిత్ర సిపిఐకే దక్కుతుందన్నారు అంత ఘన చరిత్ర కలిగినటువంటి పార్టీ 100 సంవత్సరాలు ఏ రోజు అధికారంలో లేకున్నా ఓట్లు సీట్లు మాకు ముఖ్యం కాదని పీడితే తాడిక ప్రజల సమస్యల పరిష్కారమే మహా దేయమని వేయమని పనిచేస్తుందని వారు వివరించారు మహబూబ్ నగర్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరగడం వల్ల మితిమీరిన కాలుష్యం వల్ల పేద ప్రజలు అనారోగ్యాలతో ఇబ్బందులు




గురవుతున్న పక్షంలో పారిశ్రామిక యాజమాన్యాలపై ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ఉద్యమాలు చేసింది సిపిఐ షెడ్యూల్ పేరుతో ప్రజల భూములను అన్యాయంగా లాక్కునే ప్రయత్నం చేసినప్పుడు వారి పక్షాన నిలబడి వారి గొంతు కోయి కొట్లాడిన పార్టీ సిపిఐ అన్నారు ఈరోజు మహబూబ్ నగర్ జిల్లాకి వరప్రసాదంగా ఉన్న అనేక నీటి పారుదల ప్రాజెక్టుల సాధన కోసం అవి ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అసంపూర్తిగా ఉంటే దాని తక్షణమే పూర్తి చేయాలని సంవత్సరాల తరబడి ఉద్యమాలు నిర్వహించింది సిపిఐ నేడు పేద ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పనిగా పిలుచుకున్నటువంటి ఉపాధి హామీ చట్టాన్ని సిపిఐ పోరాటాల ఫలితంగానే సాధించడం జరిగిందని గుర్తు చేశారు. ఇలా ప్రజలకు నిత్యం పనికొచ్చే అనేక కార్యక్రమాల కోసం అనేక త్యాగాలు పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి పార్టీ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నటువంటి ఈ తరుణంలో జిల్లా మహాసభలు జరగడం ఎంతో స్ఫూర్తిదాయకమని వారు తెలియజేశారు ఇదే స్ఫూర్తితో రేపు ఈ జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సభ్యులందరూ పెద్ద ఎత్తున పార్టీ గ్రామాల్లో ఉన్న అన్ని చోట్ల పోటీలు చేయాలని కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలు ఎవరికోసం పోరాడుతుందో ప్రజల మధ్య కెళ్ళి వివరించాలని వారు పిలుపునిచ్చారు. నిత్యం ప్రజలకై వారి సమస్యల పరిష్కారానికి 100 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న సిపిఐ ని మహబూబ్ నగర్ జిల్లా ప్రజలందరూ ఆదరించి పెద్ద ఎత్తున బలపరచాలని చాడ వెంకటరెడ్డి బాల నరసింహులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పి పరమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, పి సురేష్, బి కృష? యాదవ్ అల్వాల్ రెడ్డి గోవర్ధన్ ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ సి రాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు భార్గవి, ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ మహేష్, కే నరసింహ, సత్యనారాయణ రెడ్డి, శ్రీను, అమర జ్యోతి జంగయ్య ఆంజనేయులు మన్సూర్ ఖలీమ్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ధర్నాను విజయవంతం చేయండి

పెబ్బేరు ప్రజా జ్యోతి ఆగస్టు 05బీపి ఆర్ టి యు టి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మోరెడ్డి బౌద్ధారెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు టి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మో రెడ్డి బౌద్ధారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఇందిరా పార్కు నందు సెప్టెంబర్ ఒకటో తేదీన పి ఆర్ టి యు టి ఎస్ ఎం ఎల్ సి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సిపిఎస్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల అనేక రకాల సమస్యలపై పోరాడుతున్న పి ఆర్ టి యు టి ఎస్ సంఘానికి సభ్యత్వం ద్వారా బలపరచాలని, మోడల్ స్కూల్ 010 ఇంప్లిమెంట్ చేయాలని, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్,పీఆర్సి ఇంప్లిమెంట్ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు బి చిన్న రాములు ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ యాదవ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి , శివ శంకర్ యాదవ్



ఉపాధ్యక్షులు మహేష్ శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు వి రాజు, ప్రధాన కార్యదర్శి విషు?వర్ధన్ నాయుడు , మండల అసోసియేట్ అధ్యక్షులు బి రవికుమార్ ప్రాథమిక సభ్యులు హరి, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు నాణ్యతగల ఆహారం అందించాలి

న్యాయ సేవాదికార సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తాన



**నాగర్ కర్నూల్ (టౌన్): ఆగష్టు 05 ప్రజా జ్యోతి** పాఠశాల విద్యార్థులకు నాణ్యత గల ఆహారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తాన అన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం డిఈఓ రమేష్ కుమార్,డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ప్రశాంతి తో కలిసి మంగళవారం జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించి వండిన ఆహార పదార్థాలను రుచి చూసారు.అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఈగలు,దోమలు ఉండడంతో డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ ప్రశాంతి,డిప్యూటీ వార్డెన్లకు మెమో అక్కడికక్కడే జారి చేసారు.పిల్లలతో స్వయంగా మాట్లాడి వారికి అందిస్తున్న ఆహార పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు.తదనంతరం ప్రిన్సిపల్ తో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇప్పటినుంచి అయినా పరిశుభ్రత పాటిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. తదనంతరం బిజినపల్లిలోని సాంఘిక సంక్షేమపాఠశాల, కళాశాలను ఆకస్మిక తనఖీ చేసి వంటగదిని, వండిన పదార్థాలను పరిశీలించి వంటగది పరిసరాలను పరిశీలించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బిజినాపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ ఆకస్మికంగా సందర్శించి పిల్లలతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని అన్నారు.

## పెన్ననర్ రఘునందన్ రెడ్డి శత జయంతి ఉత్సవం




**నాగర్ కర్నూల్ ( టౌన్ ) : ఆగష్టు 05 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ గ్రామపంచాయతీ మొట్టమొదటి ఈ.వో రఘునందన్ రెడ్డి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందో జన్మదినంలో అడిగిడుతున్న సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించి వారి రెడ్డి మాట్లాడుతూ మీ ఆధారాభిమానాలతో ఇంత సుదీరకాలం చక్కటి ఆయురారోగ్యాలతో జీవించడం దేవుని కృపమీ అందరి ప్రేమాభిమానాలు కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జే. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు సంజీవ గౌడ్, పాండురంగయ్య, సింహారెడ్డి, జానకి రాములు, శివరాములు, వీరేశలింగం నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి

**షి టీమ్ పోలీసులు**



**దామరగిద్ద ఆగస్టు 5(ప్రజా జ్యోతి ):** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్ ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ డ్రగ్స్ గంజాయి ట్రాఫిక్ చట్టాలు సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు పోటీ పరీక్షల గురించి లీడర్షిప్ లక్షణాలు డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు చేనప్ప జ్యోతి కవిత లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే తమకు తెలిసిన వాళ్ళుగా సొంతంగా ఉండి అమ్మాయిలను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. గుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం స్నేహితులు హై-ఫై ఇవ్వడం. బ్యాడ్ టచ్ ఇది బాలుడికి బాలికకు అసహజంగా భయంగా అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలని తెలిపారు. ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం సెల్ ఫోన్ లో అశ్లీలంగా ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాలు నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ కు పాల్పడితే వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా మానసికంగా ద ృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చేనప్ప జ్యోతి కవిత విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు05:**నారాయణపేట జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అభివ ృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. టి.జి. ఎంఎస్ఐడిసీ ప్రాజెక్టు పరిధిలో రూ.26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల/జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ.40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ ( మెటర్నిటీ చైల్డ్ హెల్త్) సెంటర్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్ కి అటు వైపు కొంత స్థలం ఆక్రమణ కు గురవుతుందని అధికారులు కలెక్టర్ ద ృష్టికి తీసుకు రావడంతో స్పందించిన కలెక్టర్ వెంటనే సర్వే చేయించి కాలేజ్ కి కేటాయించిన స్థలాన్ని పూర్తి స్థాయిలో స్వాధీనం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ అమరేంద్ర క ృష్ణ? ను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లిన కలెక్టర్ ను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్, మిగతా ప్రొఫెసర్లు, వైద్యులు ఆస్పత్రి కి తాగునీటి వసతి, ప్రధాన రహదారి నుంచి ఆస్పత్రి వరకు వీధి దీపాలు అవసరమని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. ఆస్పత్రి ఆవరణ లోకి వచ్చిన ఆర్టీసీ బస్ ను చూసిన కలెక్టర్ అక్కడే ఉన్న ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య తో మాట్లాడి ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య ను ద ృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారి నుంచి ఆసుపత్రి ఆవరణ లోకి బస్సులను నడిపించాలని సూచించారు. తర్వాత ఆస్పత్రి వెనక భాగంలో ఎం సీ హెచ్ సెంటర్ నిర్మాణ పనుల ప్రారంభానికి చేస్తున్న లెవెలింగ్ పనులను పరిశీలించారు. లెవెలింగ్ పనులు వేగంగా పూర్తి చేసి ఎంసీ హెచ్ సెంటర్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. చివరగా సింగారం మలుపు దారి వద్ద గల వ ృత్తి నైపుణ్య అభివ ృద్ధి కేంద్రం పక్కన దాదాపు పూర్తి కావస్తున్న హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రూ.8.50 కోట్ల తో చేపట్టిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లో ఇంకా మిగిలిపోయిన డోర్స్, కిటికీలు, ఇతర ఎలక్ట్రికల్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ పనుల కోసం అదనంగా రూ.4 కోట్లు మంజూరు అయ్యాయని, ఆయా నిర్మాణ పనులను తొందరగా ప్రారంభించి పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. సెంటర్ ఆవరణ లో నిరుపయోగంగా ఉన్న వ ృత్తి నైపుణ్య అభివ ృద్ధి కేంద్రానికి చెందిన మూడు మరుగు దొడ్ల కు మరమ్మతులు చేయించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీ ఎంఎస్ఐడీసీ ఈ ఈ వేణుగోపాల్, డీ ఈ క ృష్ణ? మూర్తి, తహసిల్దార్ అమరేందర్ క ృష్ణ?, ఏ ఈ సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.


## డే కేర్ సెంటర్ ఏర్పాటు పై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు05:**రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాలలో నూతనంగా ప్రవేశపెడుతున్న వయోవ ృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటు కోసం నారాయణ పేట జిల్లా కేంద్రంలో అనువైన భవనాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నూతన డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు స్వఛ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు కోరగా కేవలం ఒక దరఖాస్తు మాత్రమే రావడంతో మంగళ వారం సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులతో కలెక్టర్ తన ఛాంబర్ లో డే కేర్ సెంటర్ ఏర్పాటు అంశంపై చర్చించారు. వారం రోజులలో డే కేర్ సెంటర్ కోసం ఏదైనా ప్రభుత్వ భవనాన్ని చూడాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కే.సుదర్శన్ రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ సాయి పాల్గొన్నారు.

## కిరాణా మర్చంట్ అధ్యక్షుడిగా

## ల ఉందేకోడ్ రవి ఎన్నిక



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉందేకోడ్ రవికుమార్ ను వ్యాపారవేత్తలు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని కిరాణా మర్చంట్ భవనం నందు మఖ్తల్ వ్యాపారవేత్తలు మఖ్తల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. కిరాణా మర్చంట్ అధ్యక్షుడి ఎన్నిక కోసం నిర్వహించిన అధ్యక్ష పదవి కోసం ముగ్గురు వ్యాపార వ్యక్తులు పోటీపడ్డారు. అధ్యక్ష పదవిలో పోటీపడ్డ ఇద్దరు వ్యాపారులపై 13 ఓట్లతో రవి కిరాణం యజమాని ఉందేకోడ్ రవి కు మఖ్తల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కిరాణా మర్చంట్ అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించిన వ్యాపారవేత్తలు అందరికీ క ృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్లో వ్యాపారం చేస్తున్నా మంటే నమ్మకం పైనే మనం చేసే వ్యాపారం ఆధారపడి ఉంటుందని ప్రస్తుతం పోటీ వ్యాపారంలో ప్రజలకు నాణ్యమైన నిత్యవసరకులో అందించడంలో కిరాణం దుకాణం యజమానులు శ్రద్ధ తీసుకోవాలని వ్యాపార లాభాలతో పాటు మనపై నమ్మకం ఉంచి నిత్యవసర సరుకులు తీసుకుంటున్న ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలన్నారు. ఏ విషయంలోనైనా వ్యాపారస్తులకు అండగా తను ఉంటానని అధ్యక్షుడు ఉందే కోడు రవికుమార్ అన్నారు. ఎన్నికల కార్యక్రమంలో కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ ఆగస్టు 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేదిక, వి.ఐ.పి.లు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్య అతిథి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. పట్టణం లోని ముఖ్య కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలంకరణ తో అలరించాలని అన్నారు. అటవీ, వ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, మెప్మా, మిషన్ భగీరథ, పశు సంవర్ధక శాఖ, విద్యా శాఖ, ఐ.సి.డి.ఎస్, మత్స్య శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, చేనేత జౌళి శాఖ లు స్టాళ్లు, వ్యవసాయ శాఖ, నగర పాలక సంస్థ, అటవీ శాఖ, పౌర సరఫరాలశాఖ, ఆర్.టి.సి., పోలీస్, గృహ నిర్మాణం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,అగ్ని మాపక శాఖ శకటాలు ఆయా శాఖలు సాధించిన ప్రగతి ని తెలుపుతూ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్.పి.పోలీస్ బందోబస్తు, గార్డ్ ఆఫ్



ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ సంఖ్య, ప్రతిపాదిత ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు కలెక్టరేట్ కార్యాలయం కు పంపించాలని అన్నారు. మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్, జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్.పి.డి.సి.ఎల్.అధికారిని ఆదేశించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏనుగు నర్సింహా రెడ్డి, డి.ఎస్.పి.వేంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, డి.ఈ. ఓ ప్రవీణ్ కుమార్, డి.ఫ్.ఓ సత్య నారాయణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాన్ని ప్రారంభిన మండల విద్యాధికారి నిజాముద్దీన్

ప్రజా జ్యోతి / కృష? మండలం /5/ఆగస్టు

ఈ రోజు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముదుమాల్ యందు భవిత కేంద్రాన్ని మండల విద్యాధికారి నిజాముద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటలు రాని,చెవులు వినపడని,మానసికంగా వైకల్యం కలిగిన మరియు చదువులో పూర్తిగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వారికి శిక్షణ ఇచ్చే కార్యక్రమమే భవిత కేంద్రం ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముదుమాలలో మొత్తం 281మంది విద్యార్థులకు గాను దాదాపు 18మంది విద్యార్థులను గుర్తించినట్లు తెలిపారు. వీరందరిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్,




పీఆర్టియూ జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో లైన్ మెన్ కు తీవ్ర గాయాలు

**నాగర్ కర్నూల్ : ఆగష్టు 05 ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమాదంలో విద్యుత్ శాఖ లైన్ మెన్ తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం బిజినేపల్లి మండలంలో జరిగింది.స్థానికుల వివరాల మేరకు మంగనూరు సబ్ స్టేషన్ లో లైన్ మెన్ గా పనిచేస్తున్న రాము విధులు ముగించుకుని మహబూబ్ నగర్ వెళ్తుండగా చేగుంట గేటు సమీపంలో బైక్ అదుపు తప్పి కిందపడటంతో గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు, ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని, ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.



## అనారోగ్యంతో వివాహిత మృతి

**దామరగిద్ద ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** దామరగిద్ద మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామానికి చెందినటువంటి బొమ్మన్ పాడు నవిత (18) గత సంవత్సరం కింద అదే గ్రామానికి చెందిన శేఖర్ తో ప్రేమ వివాహం జరిగింది. నవిత అనారోగ్య కారణంగా సోమవారం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్య కారణంగా కోలుకోలేక మరణించిందని తెలిపారు. నవిత తల్లి అయినటువంటి బొమ్మన్ పాడు నాగమ్మ దామరగిద్ద పోలీస్ స్టేషన్ లో తేదీ 05-08-2025 మంగళవారం నాడు ఇచ్చినటువంటి ఫిర్యాదు పై దామరగిద్ద ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

## కళాశాలలో తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ విద్య డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్




**మల్దకల్ ఆగస్టు05(ప్రజా జ్యోతి డివిజన్):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్య డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్,జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ ఆఫీసర్ హృదయ రాజు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన కళాశాలలో అడ్మిషన్లు మరియు అధ్యాపకుల హాజరు మరియు విద్యార్థుల హాజరు శాతాలను మరియు పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా అడ్మిషన్లు పెంచడానికి గత కొన్ని సంవత్సరాల నుండి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులపై మరియు ఇతర కళాశాలలో చేరి అక్కడ వసతులు పడక తిరిగి వస్తున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని కళాశాలలో చేరే విధంగా చూడాలన్నారు.ఈ సందర్భంగా వారు ప్రిన్సిపాల్, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం డైరెక్టర్ ఇంటర్మీడియట్ విద్య కృష? ఆదిత్య ఆదేశాలు అందరూ పాటించాలని పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాలకు అభివృద్ధి కోసం ఇటీవల విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు.విద్యార్థుల ఆపార్ కార్డులను అప్డేట్ చేయించాలని అదేవిధంగా విద్యార్థులకు స్కాలర్షిప్పు అందరూ అప్లై చేసే విధంగా చూడాలని,కళాశాల స్టాఫ్ వివరాలను వెబ్సైట్లో తప్పులు లేకుండా పంపించాలని సూచించారు.అదేవిధంగా ఇంకా కళాశాల అభివృద్ధి కొరకు అవసరమైన నిధులు రాబట్టడం కోసం,ల్యాబ్ సౌకర్యాల కోసం అవసరమైన నిధుల కోసం రిక్రూట్మెంట్ వెంటనే కమిషనర్ కి పంపవలసిందిగా కోరడం జరిగింది.అదేవిధంగా డైరెక్టర్ ప్రవేశపెట్టిన ఫిజిక్స్ వాలా మరియు ఖాన్ అకాడమీ ఆన్లైన్ తరగతులను విద్యార్థులలో ఎంసెట్, నీట్ తరగతులకు ఉపయోగపడే విధంగా ఉపయోగించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జి కృష?, అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్,గోవర్ధన్ శెట్టి, మాధురి, రాఘవేందర్, నీలవేణి, సుధాకర్, శ్రీకాంత్ బాలకృష?, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుడ్ కమిటీ సంతకం లేకుండా భోజనం వండకూడదు

:జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల ఆగస్టు05(ప్రజా జ్యోతి ప్రతినిధి):**విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని సమయానికి అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గ ృహంలో మౌలిక సదుపాయాల కొరతకు గురవుతున్న విద్యార్థులు ఆందోళనకు దిగిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ మంగళవారం స్వయంగా వసతిగ ృహాన్ని సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.వారు ఎదుర్కొంటున్న సమస్యలను విని,తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థుల ఆరోగ్యం,భద్రత,సంక్షేమం విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలనీ,వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. వసతిగ ృహ వార్డెన్‌పై విచారణ జరిపి పూర్తి నివేదికను అందజేయాల్సిందిగా జిల్లా బీసీ సంక్షేమ అధికారికి ఆదేశించారు. వసతి గ ృహంలోని భోజన నాణ్యతపై వస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో,అందుతున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక అధికారి నియమించడం జరుగుతుందని తెలిపారు.ఫుడ్ మెనూ ప్రకారం ప్రతి రోజు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఆహార నాణ్యతపై పర్యవేక్షణకు వసతిగ ృహంలో మూడు మంది విద్యార్థులతో కూడిన ప్రత్యేక ఫుడ్ కమిటీని ఏర్పాటు చేయాలని,



వారు వంటకు ముందు సరఫరా అయ్యే పదార్థాలను పరిశీలించి స్టాక్ రిజిస్టర్‌పై సంతకం చేయాలని ఆదేశించారు.వంట అనంతరం భోజన నాణ్యతను పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే ముందుగా తెలియజేయాలన్నారు. కమిటీ సభ్యులను ప్రతి నెల నూతనంగా ఎంపిక చేయాలని, కమిటీ సభ్యులు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మెనూను పాటించకపోతే ఫిర్యాదు చేయేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.వసతిగ ృహంలో ఎదురవుతున్న చిన్న చిన్న సమస్యలు,మరమ్మతులు తక్షణమే చేపట్టి విద్యార్థులకు అనుకూలమైన,శుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నిశిత,వార్డెన్ రజిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రుణ మాఫీ కి ప్రతిపాదనలు పంపిన జిల్లా కమిటీ

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి** ఆగస్టు05:నారాయణపేట జిల్లాలోని చేనేత కార్మికులు 2017 ఏప్రిల్ 1 నుండి మార్చి, 31, 2024 మధ్య కాలంలో తీసుకున్న చేనేత రుణాల మాఫీ కొరకు జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు నారాయణపేట చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆమె ఛాంబర్ లో జిల్లా స్థాయి చేనేత కమిటీ సమావేశం నిర్వహించారు. 2017 ఏప్రిల్ నుండి మార్చి 2024 మధ్య కాలములో చేనేత రుణాలు తీసుకున్న 118 మంది చేనేత కార్మికులకు సంబంధించిన రుణాలు మాఫీ చేసేందుకు కమిటి ద్వారా ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో చేనేత శాఖ అర్ డి.డి.పద్మ, ఎ.డి బాబు, నాబార్డ్ డి.డి.ఎం. షణ్ముఖ చారి, కో



ఆపరేటివ్ సహకార అధికారి రాంగోపాల్, నాబార్డ్ డీజీఎం, చేనేత జౌళి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ బీ నగర్ దగ్గర డబుల్ డెక్కర్ రోడ్డు

హైదరాబాద్

హైదరాబాద్ –విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోంది. ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ 5.5 కిలోమీటర్ల మేర 8వరుసలతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు రూ.650 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా...! ఈ రోడ్డు నిర్మాణం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నాగ్‌పూర్‌లో నిర్మించిన డబుల్ డెక్కర్ కారిడార్ నమూనాలోనే ఇక్కడ కూడా నిర్మించాలని భావిస్తున్నారు. ఎల్‌బీనగర్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించారు. విజయవాడ– హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఏ స్థాయిలో రద్దీ ఉంటుందో అందరికీ అనుభవమే. ఎల్బీనగర్ దగ్గర అవుటర్ వరకూ రోడ్డు విపరీతంగా రద్దీ ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఆ రోడ్లను వెడల్పు చేసినప్పటికీ రద్దీ ఏమాత్రం తగ్గడం లేదు. జాతీయ రహదారిపై నుంచి వచ్చే వాహనాలకు లోకల్ ట్రాఫిక్ కలవడంతో చాలా ఎక్కువ రద్దీగా ఉంటోంది. అందుకే వాహనాలు నేరుగా ఎల్బీనగర్‌కు చేరుకునేలా..ఇటు నుంచి కకూడ అంతరాయం లేకుండా వెళ్లేలా పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని అనుకుంటున్నారు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న మెట్రో లైన్‌ను హయత్‌నగర్ వరకూ విస్తరించాలని ఇంతకు ముందే నిర్ణయించారు. ఇప్పుడు చేపట్టబోయే నిర్మాణం దానిని కూడా దృష్టిలో ఉంచుకుని చేయనున్నారు. ఇందులో కింద సర్వీసు రోడ్డు ఉంటుంది. మధ్యలో 8వరుసల ఫ్లైఓవర్.. దానిపైన మెట్రో మార్గం ఉంటుంది. ఇలా డబల్ డెక్కర్ రోడ్డును 5.5 కిలోమీటర్ల వరకూ నిర్మిస్తారు. ప్రస్తుతం విజయవాడ– హైదరాబాద్ జాతీయ రహదారి విస్తరణ జరుగుతోంది. నగరానికి వెలుపల కొన్ని చోట్ల రోడ్ల విస్తరణ చేపట్టారు. చౌటప్పల్ దగ్గర ఉన్న మల్కాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకూ ఉన్న రోడ్డు ఇరుకుగా ఉండటంతో దానిని విస్తరించడానికి 541కోట్ల వ్యయంతో పనులు చేపట్టారు. ౭ఖీఖీ లోపల పెద్ద అంబర్‌పేట్ వరకూ రోడ్డు విస్తరణ పూర్తైంది. ఆ తర్వాత కూడా రోడ్డు వెడల్పు బాగానే ఉన్నప్పటికీ నగరంలోని ట్రాఫిక్ హైవేపైకి వచ్చి ఇబ్బంది అవుతోంది. సిటీ మధ్యలో ఉండటంతో రోడ్డును డివైడర్‌తో క్లోజ్ చేయడం ఇబ్బంది అవుతోంది. చాలా చోట్ల పాసింగ్ కోసం రోడ్డును ఓపెన్ చేయాల్సి వస్తోంది. అందుకే పెద్ద అంబర్‌పేట్ నుంచి ఎల్బీనగర్ వరకూ ఎలాంటి అంతరాయం లేకుండా ఎలివేటెడ్ మార్గం వేయాలని

## 13 న దివ్యాంగులు వయోవృద్ధుల ప్రజా వాణి

**మహబూబ్ నగర్ ఆగస్టు 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఈనెల 6 న నిర్వహించే దివ్యాంగులు వ ృద్ధుల ప్రజావాణి కార్యక్రమాన్ని అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు వ ృద్ధులు ఈ మార్పును గమనించగలరని కోరారు.

## విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణి




**ప్రజా జ్యోతి/5/ఆగస్టు** క ృష? మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడెబల్లూర్ లో విద్యార్థులకు మంగళవారం పాఠశాల గుర్తింపు కార్డులు, బెల్టులు ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ విద్యార్థులందరికి అందజేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు,దుస్తులు,నోట్ పుస్తకాలు పాటు ఐ ఎఫ్ బి ల ద్వారా విద్యాబోధన కంప్యూటర్ ల్యాబ్స్ ఏఐ టెక్నాలజీ ల్యాబ్స్ తీసుకువచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు క ృషి చేస్తుందన్నారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులు,బెల్టులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బ ృందం అర్జున్ తిరుమలరావు, చంద్రశేఖర్, రాజన్న, శ్రీనివాసులు, నర్మద,ఆనంద, రవి,భాగ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా ఫాటోస్ కలిపిన ద్రావం త్రాగి 13 మేకలు మృతి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 5:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ పరిధిలో రైతు పామాయిల్ తోటకు పిచికారి చేయడానికి యూరియా, ఫాటాస్ కలిపిన ద్రావణాన్ని మేకలు త్రాగి అక్కడికక్కడే మ ృతి చెందిన ఘటన జంగం రెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మేకల కాపరి అయిన గుట్ట కేశవులు పామాయిల్ తోటలో పనిచేస్తూ మేకలని పెంచుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం పామాయిల్ తోటకు యూరియా, పోటాస్ పిచికారి చేయడానికి డ్రమ్ములో ద్రావణాన్ని కలిపి ఉంచడంతో 13 మేకలు ద్రావణాన్ని త్రాగి మ ృతి చెందాయని యజమాని తెలిపారు.సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాసీన్ వెటర్నరీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు వారు తెలిపారు.మేకల కాపరి అయిన గుట్ట కేశవులు తెలిపిన వివరాల ప్రకారం అప్పు చేసి మేకలను పెంచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని మేకలు చనిపోవడంతో మా కుటుంబం రోడ్డు పాలు అయిందని ప్రభుత్వ నన్ను ఆదుకొని దీనికి తగిన నష్టపరిహారం అందించాలని ఆయన తెలిపారు.